# జ్ఞానోదయం

-శర్వాణి

కన్నడ మూలం : త్రివేణి

మేక పిల్లని జీవసహితంగా మ్రింగి ఎండకాచుకుంటూ పడుకున్న కొండ చిలవలాంటి తారురోడ్డు. అలానే విశ్రాంతి తీసుకుంటున్న కొండచిలువను తీక్షణ కిరణాలతో నొప్పిస్తూ జాలిలేని సూర్యుడు నడినెత్తిమీద ప్రకాశిస్తున్నాడు.

అక్కడక్కడ చెట్లకొమ్మల నీడలు పాము శరీరం మీద మచ్చల్లా కనిపిస్తున్నాయి.

పదిహేనేళ్ల అమ్మాయి అడుగులు నీడలను అనుసరించి నడుస్తున్నాయి.

వసంత నృత్యం చేయాల్సిన పాదాలు వెడుతున్నవి ఎందుకోసమో?

యౌవనంలో అడుగుపెడుతున్న అందమైన అమ్మాయినీ, అంతకు రెట్టింపు వయసులోని బాధ, వ్యధ, నిరాశలతో బరువుగావున్న మనసునూ మోస్తున్న ఆమె బుల్లి పాదాలు నీళ్ళలోపల దాక్కోవడానికి వెడుతున్నాయి.

వికసిస్తున్న యౌవనం, ఎండిన మనసు, సౌందర్య సౌరభాలకు పుట్టిల్లయిన ఆమె ముద్దుమొహం తన అరుణరాగాన్ని కోల్పోయింది.

ముసలి మనసుకు ప్రాయపుముసుగు చక్కటి దుస్తులతో, పూల ఆభరణాలతో కళకళలాడుతూ వుండవలసిన వసంతుడు, ఆకాలంలో, తన దుస్తులు విప్పి, ఆభరణాలను కోల్పోయి బోసిగా వున్నాడు.

జీవితపు మొదటిమెట్టుమీద నుంచుని మృత్యువు ఆహ్వానం పలుకుతోంది.

పేరు సుధ:

మనసు విషం సేవించిన నీలకంఠం:

ప్రేమ వాహిని కోసం దోసిలి పట్టిందామె. కాని ఆమెకు దొరికింది నిప్పు రవ్వల ధార మాత్రమే.

ఫలితం?!

ప్రాయపు శరీరాన్ని ముసలి మనసూ మోస్తూ గంగమ్మతల్లిని ఆశ్రయించడానికి వెడుతోంది.

జీవితంపైన విసుగుపుట్టినవారికి, భగ్న ప్రేమికులకూ, పరీక్షల్లో ఉత్తీర్ణులు కానివారికి, ప్రపంచం వద్దనుకున్నవారికి స్వగృహంలా కనిపించే నదిగట్టువైపుకు నడుస్తోంది.

కమిలిపోయిన మనసులోని వేడికి తట్టుకోలేక గంగమ్మతల్లి కళ్ళల్లో సుళ్ళు తిరిగి ఆమె కపోలాల మీదనుండి జారి క్రిందికి ప్రవహిస్తోంది.

ఎందుకిలా జరిగింది?

తను ప్రేమించడం నేరమా? విశ్వసించడం నేరమా?

ఏది నేరం?

అతడిని ప్రేమించకుండా వుండడం సాధ్యమా? అందులో తాను!?

ఎంత అందగాడతడు!



ఒక చెట్టు మొదట్లో కూలబడి ఏడుస్తోందామె ఎంత అందగాడతడు!

అతని కౌగిలి కోసం పరితపించేది ఆమె. అతని మధుర వాక్కులను వినడానికి తపించి పోయేది.

ఎంత ఇంపుగావుండేవి ఆ పలుకులు! ఎంతటి ఆకర్షణ ఆ కళ్ళల్లో!

కాని ఏనుగుపాదాలు పుష్పాన్ని తొక్కివేశాయి. ఇప్పటికీ అతనిమీద కోపం రావడం లేదామెకు.

అతని చేతులామెను దూరంగా తోసేశాయి పెళ్ళి ప్రసక్తి రాగానే.

చిరునవ్వు చెరగని పెదిమలు. మరో నవ్వుని పులుముకున్నాయి.

కొంటె నవ్వేలు వెదజల్లె కళ్ళు ఇప్పుడూ నవ్వాయి హేళనగా.

పట్టుదారాల్లాంటి అతని మాటల తూటాలు అతని అందమైన పెదవుల మధ్యనుండి బయటపడి శూలాల్లా ఆమె హృదయాన్ని తూట్లు పొడిచాయి.

"ఆc?.... పెళ్ళా? మనకా? నీకేమన్నా బుద్ధుందా అసలు? పెళ్ళయితే మనం ఒకర్నొకరు ఇంతగా ప్రేమించుకోగలమా? మనం ఎప్పటికీ ప్రేమికులుగానే వుండిపోదాం, మనమధ్య పెళ్ళి ప్రసక్తివద్దు. ఏమంటావ్?"

ఆమె వింటోంది రాతిబొమ్మలా, కళ్ళు రెప్పవేయకుండా, పెదవి కదపకుండా కూర్చుని వింటోంది.

ఆమెకు ఏడవాలనిపించింది. ఏడుపు రాలేదు. పిచ్చిగా నవ్వుదామనుకుంది- ఊహూc నవ్వురాలేదు. గట్టిగా అరుద్దామనుకుంది గొంతు పెగల్లేదు.

కాని అతడిని ద్వేషించడం చేతకావడంలేదామెకు.

అది సంభవమా!

ఎంత అందగాడతడు!

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను." అందామె చైతన్యం కలిగాక.

"నేనూ అంతే. అందుకే పెళ్ళివద్దంటున్నాను. ఆఖరిదాకా మనం ప్రేమికులుగానే వుండిపోదాం. పెళ్ళయితే ప్రేమకూడా యాంత్రికంగా తయారవుతుంది. తరువాత అంతా కృత్రిమం...."

"అయితే?......" ఆమె కంఠం వణికింది.

అందం ఆడవారి సొత్తనుకునే వాదాన్ని సవాల్ చేసేలా వున్నాడు.

పెదవులమీద చెరగని చిరునవ్వు. కొంటెగా నవ్వేకళ్ళు, మొరటుగావున్నా ఆకర్షించే చెంపలు, అందమైన క్రాపు, వెయ్యిమంది మధ్యలోవున్నా ప్రత్యేకంగా కనుపించే పొడుగు, ఠీవి....

ఎంత అందగాడతడు!?

అతని గుడ్డలెప్పుడూ మాసేవికావు. క్రాపు చెరిగేదే కాదు. బూట్లు తళతళ మెరిసేవి. మొహం కళకళలాడుతూ వుండేది. ఇక అతని మాటలు ఎంచివుంచిన ఆణిముత్యాలు. అతని పలుకులు వింటూ కూర్చుంటే నిద్రాహారాలమాటే గుర్తుండేదికాదు ఏమీ కావాలని అనిపించేదేకాదు. అతనిమాటల తీయదనం ముందు తేనె కూడా చేదుగా అనిపించేది.

> కృష్ణమాయ సిన్మా చూస్తున్నాను. జమునా నాగేశ్వరరావులు హీరోహీరోయిన్లు- వళ్లూ వళ్లూ రాసుకోంటూ - కళ్లూ కళ్లూ కలుపుకొంటూ ఓ ప్రణయ గీతాన్ని ఆలాపిస్తున్నారు. నా ముందు సీట్లో కూచున్న ఆమె పక్కనున్న భర్తతో అంటోంది. చూడండి బాగా చూడండి. ఎంత ఆనందంగా ప్రేమించుకొంటున్నారో - ఒక్కరోజయినా మీరు ఆ నాగేశ్వరావులా నన్ను లాలించేరా! గోముగా అడిగింది.
> ఆ భర్త కొంచెం ఇబ్బందిగా కదిలి - అటూ ఇటూ చూసి ఆమెతో మెల్లిగా అంటున్నాడు.- "సర్లే! అలా ప్రేమించడానికి నాగేశ్వరరావు ఎంత పుచ్చుకుంటాడో తెలుసా! లక్ష రూపాయులు. ఇక నోర్మూసుకొని సిన్మా చూడు." మేడిశెట్టి

అతని కళ్ళల్లోని ఆహ్వానం ఎంత శక్తిమంతమైనది!

దానిముందు మిఠాయి కొట్టుముందు మొండికేసి కూర్చునే చిన్నపిల్లలా ఉండిపోయేదామె.

అతని మాటల్లోని మత్తు మందుకు మొహంలోని మందహాసానికి, భవ్యమైన అతని ఆకారపు ఠీవికి మారుపోయిన పదిహేడేళ్ల పడుచు - అప్పుడే ప్రపంచంలో అడుగుపెట్టిన అసహాయురాలైన పసిపాపలా అయిపోయేది.

ఇంట్లో తల్లిని, తండ్రిని ఆటలు పట్టించే ఆమె, ఇక్కడ అతని చేతిలో కీలుబొమ్మగా మారిపోయేది.

ఆమెకాళ్ళు వృద్ధురాలి కాళ్ళలా అస్థిరాలయాయి. తళ తళ మెరిసే కళ్ళు మసకబారాయి.

నిర్జనమైన దారిలో నడుస్తోందామె. అతని జ్ఞాపకాల బాకు ఆమె హృదయంలో దాగిన దుఃఖాన్ని చీలుస్తోంది.

"నీ కెవరిమీద ప్రేమలేదో అతడిని పెళ్ళిచేసుకో-"

"ఇదే నీ ఉద్దేశమా!" బెదురుతూనే అడిగింది సుధ.

"మనం ప్రేమికులుగానే వుండిపోదాం." నవ్వుతూనే అన్నాడతడు.

ఆ వేళ పున్నమి. సుధకు కారుచీకటయింది.

"ఎంత నీచబుద్ది నీది!" సుధ గోణిగింది.

"నా రాణీ, నా మాట విను!"

"వినను. ఈ నాటకం ఇక చాలు" అంటూాక్రుంగిన మనసుతో లేచిమంచుంది సుధ.

విశాలమైన ఎద - పాము పుట్టలాటి ఆ ఎదలో రెండు నాలికల పాము....

"మన ప్రేమ శాశ్వతంగా వుండాలనే నే నిలా చెపుతున్నాను" అంటూ ఆమెను ఓదార్చడానికి ప్రయత్నించాడు.

సుధ కనుబొమలు ముడిపడ్డాయి. తెల్లగా పాలిపోయిన మొహం భగ్గుమండింది.

"ముందే ఈమాట చెప్పివుంటే....."

"నువ్వు కోపం తెచ్చుకున్నపుడు కూడా ఎంత అందంగా వుంటావో తెలుసా?"

ఆమె దూరంగా జరిగింది. అతనీవేపు చూసింది. చెంప చెళ్ళుమనిపిద్దామని చేయి పైకెత్తింది.

ఎరత అందగాడతడు!

ఎత్తిన చేయ్యి దించి ఏడుస్తూ పారిపోయి వచ్చిందామె.

ఆమె కల చెరిగిపోయింది. హృదయం విరిగిపోయింది.

చనిపోయిన శిశువును గర్భంలో మోస్తున్న తల్లిలా వుంది సుధ.

పైన నవచైతన్యం. క్షణక్షణానికి చిగురిస్తున్న యౌవనం. లోపల నిర్జీవమైన మనసు.

కన్నీటి సముద్రానికి మందహాసపు తొడుగు.

తల్లిదండ్రులు ప్రేక్షకులయ్యారు ఈ నటి నాటకం చూడ్డానికి.

కాని సుధ ఎప్పుడూ ఉత్తమ నటిగా పేరు తెచ్చుకోలేదు.

మాట- పలుకు, ఆహారం - నిద్రల్లో తేడా కనిపించింది తల్లికి.

"అలా వున్నావేమిటి సుధా?"

"ఎలా?" నవ్వింది సుధ.

"సరిగ్గా అన్నం తినవేం?"

"తింటున్నాగా అమ్మా!"

ఇవే సమాధానాలు. నిప్పుల పరుపు మీద ముళ్ళదుప్పటి కప్పుకుని పడుకున్న పుష్పాన్ని చూస్తూ తల్లి మనసు కుమిలిపోయేది.

"నిద్ర పట్టడం లేదా తల్లీ!"

"వస్తోందమ్మా"

రెండు రోజుల అభినయంతో ఓడిపోయింది సుధ. విసిగిపోయింది.

దాంతోబాటు అతని జ్ఞాపకాలు.

కాలిన గాయం మండుతోంది.

క్షణక్షణానికి దేహాన్ని వ్యాపిస్తున్న విషం. సప్తసముద్రాలను తాగినా తీరని దాహం, విశ్వమంతటినీ కానుకగా పుచ్చుకున్నా తీరని శూన్యం.....

అతనే కావాలి ఆమెకు!

మరి అతనికో?

ఆమె అతనికి- మకరందాన్ని వెతుకుతూ తిరిగే తుమ్మెదకు అనాయాసంగా దొరికిన ఓ పూవు.

సరోవరపు నీటిలో ఆడుకోవడానికి ఆమె- కోరుకున్నది హంసనికాదు-కాకిని, తెల్ల కాకిని.

ఆమె పిచ్చిదానిలా రైలెక్కి సాగరంలో దిగి కృష్ణ సాగరపు ఆనకట్టవేపు నడిచింది. నిరాశతో జనించిన పొగక్రమ్ముకొని కళ్ళు కనిపించకుండా బ్రతుకు భారమైన ఆ క్షణంలో.....

ఆదర్శ ప్రేమ! ఎంత అందమైన పదం!

ప్రేమకోసం ప్రాణాలర్పిస్తున్న యువతి ఆమె.

సుధ కళ్ళు తెరిచింది. నడుస్తోంది.

శలవు రోజున వున్న బడిలా ఆనకట్ట నిర్జీవంగా వుంది. మధ్యాహ్నపు ఎండ ఆమె కళ్ళకు తీక్షణంగా తగుల్తోంది. ఆమె తనచేతులు కళ్ళకు అడ్డు పెట్టుకుంది.

ఆమెకు నవ్వు వచ్చింది. చావడానికి వెడుతున్న తన కళ్ళను రక్షించుకునే ఆలోచన.

సుధ నవ్వింది.

వెంటనే చకితురాలైంది.

అరె, తను నవ్వగలుగుతోంది, తాను ఇక ఎప్పటికీ నవ్వలేనేమో అనుకుంది ఆమె. తీగలతో నిర్మించిన లతా మంటపం చల్లగా వుంది. తీగల ఆకుపచ్చరంగు, ఎర్రటి మొగ్గలనుచూసి తన చీరె గుర్తొచ్చిందామెకు.

ఆకుపచ్చ, ఎరుపు ఆకుల చీరను ఎంతో ఆశతో కొన్నది తను. కొత్తచీర ఒక సారికూడా కట్టుకోలేదు. ఒక్క సారైనా కట్టుకుంటే బాగుండేది.

హుఁ ఎంత చపల చిత్తురాలుతాను? ఒకవేళ బ్రతికినా కావిరంగు చీర మాత్రమే కట్టుకోవాలని కదూ తను నిర్ణయించుకొన్నది!




జాస్తి వెంకట సీతాపతి, లక్ష్మీ కృష్ణమురళీ మనోహరమూర్తి అనే మూర్తి చదువు కోసం హాస్టల్లో చేరాడు. సామానంతా గదిలో సర్దుకున్నాక టవలూ, సబ్బు బిళ్లా తీసుకొని బాత్‌రూమ్ వేపు వెళ్లాడు. వరండాలోంచి అవతలకి వెళ్లేసరికి చెవులు బద్దలయేటట్టు పాటలు బాత్‌రూంలోంచి వినపడుతున్నాయి.

"ఏం నాయనా- నీకేమన్నా పాట లొచ్చా?"

వెనకనుంచి ఓ సీనియర్ అడిగాడు.

"రావు"

"అయితే నీ ఖర్మ - స్నానాల గదికి లోపల గొళ్లెం విరిగిపోయింది" మేడిశెట్టి

జీవితపు ఆనందానికి చిహ్నమై ఆకుపచ్చరంగు చీర గురించి తనెందుకు ఆలోచిస్తోంది?

బలవంతంగా తన ఆలోచనలను ప్రక్కకునెట్టి కార్డు బయటకి తీసి వ్రాయసాగింది. కార్డు కుడివేపున అలవాటు చొప్పున "క్షేమం" అని వ్రాసింది.

"క్షేమం!"

మళ్ళీ నవ్వొచ్చిందామెకు.

క్షేమం కొట్టేసి రెండు లైనులు వ్రాసి పూర్తిచేసింది.

లేచి నేరుగా ఆనకట్టవైపు నడిచింది.

ప్రవాహపురోజులు. శ్రావణమాసపు కావేరి నిండుగా ప్రవహిస్తోంది. తెరచిన తలుపులలో నుండి ప్రవాహం ఒక్క పుదుటున బయటపడి బండరాళ్ళమీదపడి నురుగులు కక్కుతూ పైకెగసి మళ్ళీ క్రింద పడి ప్రవహిస్తోంది.

ఓహ్! ఎంత సౌందర్యం! ఏమి అందం!

దైవసృష్టిలో మానవుడిని 'మహాకృతి' అని వాదించే వారిని ఓడించేలా వుంది ఆ నిసర్గ సౌందర్యం.

సుధ అన్నిటిని మరచి ఆకలిగొన్న కళ్ళతో కావేరిని చూస్తూ కూర్చుంది.

చిన్నప్పటినుంచి సౌందర్యోపాసకురాలు సుధ. కావేరి ప్రవాహంలో తానో అణువులా తేలిపోతున్నట్లనిపించిదామెకు.

ఏమి జోరు? ఎంత అందం!

తాను క్రిందికి దూకితే!?

సుధ వణికిపోయింది:

అదిగో అక్కడ ఎండుటాకు తేలుతోంది. తనూ అలాగే.... తన సందేశాన్ని తీసుకెళ్ళే పుత్తరం వారి కళ్ళల్లో

కాని ఎన్ని రోజులు?

కొద్ది రోజులు మాత్రమే.

తరువాత అంతా ప్రశాంతంగానే సాగిపోతుంది.

అగాధమయిన జలరాశిలో పడే చిన్న రాయి ఆమెచావు.

కూతుర్ని పోగొట్టుకున్న తల్లి దుఃఖాన్ని దిగమ్రింగి నవ్వగలదు.

అవునూ! తను ఎవరిమీద కసి తీర్చుకుందామని వచ్చిందిక్కడికి?

తల్లిదండ్రుల మీద ఆమెకేం కోపం లేదు. ఎవరికోసం ఆమె చావును కోరుతోందో ఆ వ్యక్తి తన చావుతో ఎంత మాత్రం చలించడని ఆమెకు తెలుసు.

తన ముక్కు కోసుకుని మొహాన్ని వికృతంగా చేసుకునే మూర్ఖత్వం కాదూ తనది!

తన జ్ఞాపకాలతో అతను బాధపడితే ఎంత బాగుండేది? కాని అతనికి తన గుర్తే వుండకపోతే... అప్పుడో! రేపు మరో అందగత్తె అతనికి దొరికి....

తను ఏం సాధించినట్టు!

తను అందగాడని ఎంత పొగరు అతనికి! వెలిగిపోతున్న అందం కాదది. మాడ్చి వేసే అందం. దాని వేడికి రెక్కలు కాల్చుకునే దీపపు పురుగు లెన్నో. అందులో తను ఒక్కతి.

తాను ప్రేమించింది అతడినా? లేక అతడి అందాన్నా? తనను అతని వేపు లాగుతున్నది ఆకర్షణా? ప్రేమా? అతడు కురూపి అయుంటే తను అతడిని ప్రేమించేదా?

అందం, ఆకర్షణల సుందర మిశ్రమం అతను. అందుకే తను అతడిని కోరుకొంది.

అయితే అందంలేనిచోట ప్రేమ లేదా? తనది నిజమైన ప్రేమే అయితే అతనలా అన్నప్పుడు ఎక్కడైనా సుఖంగా వుండు అనాల్సింది.

ప్రేమ పక్షికి స్వార్థపు రెక్కలా

ఎంతటి అపహాస్యం!

ప్రేమా --త్యాగమూ.... తేడా ఏముంది!

అతన్ని త్యాగం చేసి బ్రతకలేని తన ప్రేమ ఎందుకు!

తనూ అందగత్తె, యువతి. అందుకే అతడూ తనవల్ల ఆకర్షితుడయ్యాడు. అత

నికి తనపట్ల వున్నది వట్టి ఆకర్షణ కాని తల్లిదండ్రుల త్రాసులో తన కెంత వెల వున్నది.

తనెలా వున్నా వాళ్ళు ప్రేమిస్తారు.

"సుధ మా యింటి వెలుగు. మా యింటి లక్ష్మి." తల్లి అంటుండేది.

ఒక్కతే కూతురు తల్లికి- అలా అనుకోవడంలో ఆశ్చర్యమేంలేదు.

'సుధవుంటే పదిమంది మగపిల్లలు వున్నట్టే' - అనే వారు తండ్రి- ఆమె గడుసుదనాన్ని చూసి.


కాని ఆ గడుసుపిల్ల వేసిన అడుగు ఏలాటిది?

హృదయం సిగ్గుతో తలవాల్చింది. కళ్ళలో నీరు తిరిగింది.

అందగాడా అతడు!

ముళ్ళకర్ర అది నాలుక. అదిమి పట్టిన కార్కు అతని పశుతనం. పట్టు సడలించగానే పైకెగసింది.

ఆ మాట అనేటపుడు అతను హేళనగా నవ్వుతూనే వున్నాడు. నలిగిన పుష్పలోని అందాన్ని చూడగోరే సౌందర్యోపాసకుడతడు. నరబలి ఇచ్చి పుణ్యం వాంఛించాలనుకునే సాధకుడు.




అతనిది హృదయంలేని ఆకలి. అతనికి కావల్సింది కామవాంఛ- కంకణపు ధర్మబంధం కాదు.

ప్రాణత్యాగం చేసే విలువ కట్టచ్చా అతడికి. ప్రాణార్పణ చేయించుకునే యోగ్యత ఎవరికైనా వుందా అసలు?

అతను లేకుండా తాను బ్రతకలేదా? అతన్ని చూడకుండా తనకు రోజులు గడవ్వా? అతని మాట వినకుండా తను బ్రతకలేదా?

జరిగిందంతా తన మంచికే అని ఎందుకనుకోకూడదు?

తన ఈ ఓటమి, గెలుపు గోపురానికి పునాది అని ఎందుకనుకోకూడదూ?

అవ్యక్తహస్తం క్షీర సముద్రాన్ని చిలుకుతోంది. పాలసముద్రంలో నుండి చినుకులు చుట్టూ ఎగిరిపడుతున్నాయి.

సాగరంవేపు పరుగులిడుతున్న నదిని చూస్తూ నుంచుంది సుధ.

దీ ఎంపైర్ స్ట్రైక్స్ బ్యాగ్‌లో ఒక దృశ్యం.

